## రాజధాని శంకుస్థాపన పనులు నిలిపివేత..?

రాజధాని శంకుస్థాపన పనులను నిలిపి వేయాలని మధ్యంతర ఉత్తర్వులను గ్రీన్ ట్రిబ్యునల్ జారీ చేసింది. సుప్రీంకోర్టులో పి.శ్రీమన్నారాయణ వేసిన పిటిషన్‌ను గ్రీన్‌ట్రిబ్యునల్‌కు బదిలీ చేసింది. దీనిపై స్పందించి తక్షణమే రాజధాని శంకుస్థాపన యుద్ధప్రతిపాదిక నిర్మాణ పనులను నిలిపివేయాలని, మూడు పంటలు మరియు ఖనిజ పంటలు పండే వ్యవసాయ, జరీ భూములలో రాజధాని నిర్మాణ పనులు నిలిపివేయాలంటు గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో సిఆర్‌డిఏ అధికారులను కౌంటర్ ఆఫెడవిట్ ఈ నెల 18 లోపు ధాఖాలు చేయాలని వారు కోరినట్లు సమాచారం.

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

# రాజధాని వార్తలు

## అమరావతి గేట్‌వే



ఆదివారం 18 అక్టోబరు, 2015 | అమరావతి. సంపుటి : 1 సంచిక 3 | www.rajadhanivartalu.com, facebook.com/rajadhaniv | పేజీలు 4 వెల : రూ. 5.00



వివరాలు 4 లో — కటక్‌లో వెర్రెక్కిన అభిమానం



వివరాలు 4లో — ఫుట్ బాల్ క్రీడా సంగ్రామం



వివరాలు 2 లో — గతం — కాకతీయ చరిత్ర

వచ్చే సంచికలో... — ఆమె — నైరాశ్యంలో 'ఆశ'

వివరాలు 2 లో — సమన్వయంతో ఏర్పాట్లు పర్యవేక్షించాలి : కలెక్టర్ కాంతిలాల్



వివరాలు 4లో — శశికపూర్‌కు జీవిత సాఫల్య పురస్కారం



వివరాలు 2లో — ఇది 'మీలో ఎవరు కోటీశ్వరుడు' అసలు రహస్యం



వివరాలు 3 లో — ప్రక్షాళన మనోహర్‌కు సాధ్యమేనా?


## ఈవారం రాజధాని

- శరవేగంగా శంకు స్థాపన పనులు
- సమీక్షించిన మంత్రులు నారాయణ, పత్తిపాటి పుల్లారావు తదితరులు
- ప్రధాని పర్యటన ఖరారు
- ముఖ్యమంత్రి ఈ-పాలన ఏర్పాట్ల ఆవిష్కరణ
- ప్రత్యేక హోదాకోసం ప్రతిపక్షనేత వైఎస్ జగన్ నిరవధిక నిరాహార దీక్ష
- 4వ, రోజుకు చేరుకున్న నిరశన దీక్ష
- భారీ సినిమా రుద్రమదేవి విడుదల

రాజధాని ప్రారంభానికి

## ట్రాఫిక్ మళ్లింపు

శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చే వాహనాలను అరకిలోమీటరు నుండి కిలోమీటరు దూరంలోనే నిలిపివేస్తారు. ఈ మేరకు ఆయాప్రాంతాలనుండి వచ్చే అతిధులకు రహదారి సమీపంలో పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడినుంచి సమీప శంకు స్థాపన ప్రాంతానికి కాలినడకన చేరుకుంటారు. విజయవాడవైపు దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రముఖులకు గన్నవరం విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ ద్వారా శంకుస్థాపన ప్రాంతానికి తరలిస్తారు. విజయవాడనుంచి ప్రకాశం బ్యారేజీ ఉండవల్లి సెంటర్, పెనుమాక, కృష్ణాయపాలెం, వెంకటపాలెం, అడ్డరోడ్డు, మందడం, మల్కాపురం, వెలగపూడి, ఉద్ధండరాయునిపాలెం మీదుగా శంకుస్థాపన స్థలానికి చేరుకోవచ్చు. విజయవాడనుండి వారధి, ఎన్ఆర్ఐఆసుపత్రి, మంగళగిరి, డాన్‌బాస్కోపాఠశాల, ఎర్రబాలెం, కృష్ణాయపాలెం, వెంకటపాలెం, అడ్డరోడ్డు, మందడం, మల్కాపురం, వెలగపూడి, ఉద్ధండరాయునిపాలెం మీదుగా శంకుస్థాపన స్థలానికి చేరుకోవచ్చు.

## శాన్ ఫ్రాన్సిస్కో రోడ్లను తలదన్నేలా..

# రాజధాని రోడ్లు

- అత్యద్భుతమైన రాజధాని నగర రోడ్లు
- దేశంలోనే తొలిసారి రూపొందిస్తున్న సమాంతర రహదారులు
- కేవలం రెండు చోట్ల మాత్రమే 'వీ'ఆకారంలో వంపులు
- 314 కిమీ విస్తీర్ణంలో రాజధాని రోడ్లు
- 64కిమీ ఎక్స్ ప్రెస్‌వే
- ప్రధాన రహదార్ల పొడవు 104 కిమీ

రాష్ట్రరాజధాని శంకుస్థాపన దగ్గరపడుతుండటంతో అమరావతి నగరంలో రహదారుల వ్యవస్థను ప్రభుత్వం ఆవిష్కరించింది. అత్యంత ప్రధాన మౌలిక సదుపాయాలయిన రోడ్ల విషయంలో సర్కారు దేశంలో ఎక్కడా లేని విధంగా వంపులు లేకుండా, సమాంతరంగా అత్యున్నత ప్రమాణాలతో రహదారులను నిర్మించనుంది. కేవలం ఒకటి రెండు చోట్ల మాత్రమే రోడ్లను వీ ఆకారంలో వంపు తిప్పింది. కృష్ణానదికి సమాంతరంగా ఇతర నిర్మాణాలు మొదలవుతాయి. సింగపూర్ ఇచ్చిన రాజధాని కేంద్ర ప్రాంతం(సీడ్ క్యాపిటల) ప్రణాళిక, రాజధాని బృహత్ ప్రణాళికలోని రోడ్లపై దేశంలోని సాంకేతిక నిపుణులు, రోడ్లు భవనాల శాఖల అధికారులు, ప్రజలనుండి వచ్చిన సూచనలను రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) అధ్యయనం చేసింది. వారి నుంచి సేకరించంచిన సమగ్ర సమాచారంతో సమాంతర రోడ్డును ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలపై ప్రజలనుంచి మరిన్ని సూచనలు సలహాలను ప్రభుత్వం కోరుతుంది.

**రహదారులు** : ప్రధాన రహదారుల పొడవు 314 కిమీటర్లు. అమరావతి నగరంలో రోడ్లన్నీ సమాంతరంగా ఉంటాయి. ప్రధాన రహదారుల పొడవు 314 కిమీ ఉంటుంది. రాజధానిలో 11కిమీ పొడవు, వెడల్పుతో ప్రణాళిక ప్రకారం చతురస్రాకారంగా దాదాపు 121 గడులు రానున్నాయి. రోడ్లను వీ ఆకారంలో మలుపు తిప్పిన చోట 1 ఇంటూ 2 కిమీ రహదారి వస్తోంది. ఎక్స్‌ప్రెస్ రోడ్లు రెండు మాత్రమే కొంత వంపు తిరిగాయి. రోడ్డు గ్రిడ్‌లో భాగంగా ప్రభుత్వం , పర్యాటకం, వైద్య-ఆరోగ్యం న్యాయస్థానాలు, విద్య, క్రీడలు, వాణిజ్యం సహా తొమ్మిది ప్రాంతాలకు కలుపుతూ సువిశాల రహదారులు నిర్మితమవుతాయని ప్రభుత్వం తెలిపింది. ఇందులో శ్రీఘ్ర బస్సు రవాణా వ్యవస్థ(బీఆర్‌టీఎస్)మాస్ ర్యాపిడ్ రవాణా వ్యవస్థ (ఎంఆర్‌టీఎస్) తేలికపాటి వాహనాల శీఘ్ర రవాణా వ్యవస్థ (ఎల్ఆర్‌టీఎస్) రహదారులు ఏర్పాటు చేయనున్నారు.

ఎక్స్‌ప్రెస్‌వే: ఎక్స్‌ప్రెస్‌వే 64 కీమీ పొడవు ఉంటుంది. రాజధాని ప్రాంతంలో పట్టణ రవాణాకు ప్రధాన మార్గం ఇదే, దాదాపు 200 అడుగుల వెడల్పుతో సర్కారు దీన్ని నిర్మించనుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వేల్లో అనంత వరం దగ్గర్లో, తూళ్లూరు నుంచి రాజధాని సరిహద్దు మీదుగా వద్దమానుకు వెళ్లే రహ దారిలో కొన్ని వంపులు ఉన్నా యి. కృష్ణయ్య పాలెం నుంచి వెంకటాపాలెం, వెంకటాపాలెం నుంచి ఉండవల్లి వెళ్లే రహదారి సమాంతరంగా ఉంది. ఆ ప్రాంతాలను చేరుకునేందుకు వీలుగా అక్కడ వీ ఆకారంలో వంపు ఉంటుంది. అంబేద్కర్ నగర్, బాపూ జీనగరం, వద్ద కొంత వంపు ఉంటుంది.







శాన్‌ఫ్రాన్సిస్కో నగర రోడ్లు

***ప్రధాన రహదారులు :***

ఈ ప్రధాన రహదారులు పొడవు 104 కిమీ ఉంటుంది. దాదాపు 165 అడుగులు లేదా 50 మీటర్ల వెడల్పుతో ఉండే ఈ రోడ్లు రాజధానిలో ప్రధాన మార్గాలుగా సేవలందిస్తాయి. ఉప ప్రధాన రోడ్లను అనుసంధానం చేసుకుంటూ రాజధాని రహదారి వ్యవస్థ జాతీయ రహదారులతో అనుసంధానం అవుతుంది.

ఉపప్రధాన రహదారులు రహదారులు 130 అడుగుల వెడల్పుతో ఉంటాయి. రాజధానిలోని అంతర్గత రోడ్లను ప్రధాన రహదారులు, ఎక్స్‌ప్రెస్ వేలతో అనుసంధానం అవుతుంది.

సబ్‌రోడ్లు రాజధానిలో సబ్‌రోడ్లు, అంతర్గత రోడ్లు, 80,60,40 అడుగుల వెడల్పుతో ప్రభుత్వం సమాంతరంగా నిర్మించ నుంది. ఈ రోడ్లన్నీ కొన్ని ప్రాంతాల్లో మినహా ఎక్కడా వంపులు తిరగదు.

## ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు

# హోదా కోసం పోరు



**ఆర్వి ప్రతినిధి, రాజధాని :** ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు అనేనినాదంతో బుధవారంనుంచి గుంటూరులో ప్రతిపక్షనేత వైయస్ జగన్మోహనరెడ్డి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ప్రత్యేక హోదా ఇవ్వకపోతే కేంద్రంలో తన మంత్రులను ఉపసంహరించుకుంటానని చంద్రబాబు అల్టిమేటం ఇస్తే కేంద్రం దిగివచ్చి ప్రత్యేక హోదా తప్పకుండా వస్తుందని ఆయన తెలిపారు. అయితే అలా చెప్పే దమ్మూ, దైర్యం బాబుకు లేవని ఎందుకంటే అలా చెప్పిన 24 గంటల్లో తాను జైలుకు వెళ్లాల్సివస్తుందని భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు మనస్సు మార్చుకొని కేంద్రంపై ప్రత్యేక హోదా కోసం ఒత్తిడి తెచ్చేవరకు పోరు కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదావస్తే రాష్ట్రంలో అపారమైన ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ప్రతిఒక్కరికీ ఆయన శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు.

తాము అధికారంలోకి వస్తే ఐదేళ్లుకాదు పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని అప్పటి ప్రతిపక్షనేతలు బీజేపీ, టీడీపీ ఊరూర చెప్పి, మేనిఫెస్టోలో పెట్టారని ఇప్పుడు మాటమరుస్తున్నారని ఆయన విమర్శించారు. హోదావస్తే నోవేకన్సీ బోర్డులుండవనీ రాష్ట్రంలో డిగ్రీ తీసుకున్న ప్రతీ విద్యార్థి ఉద్యోగం కోసం హైదరాబాద్ చూడనక్కర లేదని రాష్ట్రంలోనే యువతకు ఉపాధి దొరుకుతుందని ఆయన తెలిపారు. చంద్రబాబు నిరుద్యోగులకు ద్రోహం చేస్తున్నారని, ఎన్నికల ముందు రైతు రుణాలు, డ్వాక్రా రుణాలు భేషరతుగా మాఫీ చేస్తామని చెప్పారు కానీ రైతులనూ, ఆడపడుచులనూ నిలువునా మోసం చేశారన్నారు. ప్రతిఒక్కరికీ ఇల్లని కట్టిన ఇళ్లకు కూడా బిల్లులు ఇవ్వటం లేదన్నారు. ఇంటికో ఉద్యోగం ఇవ్వకపోతే రెండువేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి ముఖ్యమంత్రి జాబు సంపాదించుకున్నారని కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్నవి కూడా తీసేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో లక్షా 42వేల 828 ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని విభజన సమయంలో లెక్కలు చూపారన్నారు. డీఎస్సీ పరీక్షలు రాపి ఫలితాలు ప్రకటించినా ఇప్పటివరకూ భర్తీ చేయలేదన్నారు. క్లస్టర్ విధానమంటూ ఉన్న పాఠశాలలను , హాస్టళ్లను తగ్గించి మిగులు ఉద్యోగులున్నారని డీఎస్సీ ఉద్యోగులకు మొండిచెయ్యి చూపిస్తున్నారన్నారు. ఏపీపీ ఎస్సీ పరీక్షల కోసం లక్షలాదిమంది నిరుద్యోగులు పట్టణాలు, పల్లెల్లో సంవత్సరాల తరబడి కోచింగ్ తీసుకుంటున్నా

2 లో

ఇంద్రకీలాద్రిపై

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

విజయవాడ ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో ఈ నెల 13 నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయి. ఏటా జరిగే ఈ ఉత్సవాల కోసం ఆలయ అధికారులు భారీ ఏర్పాటు చేస్తున్నారు. వన్ టౌన్ వద్ద ఉన్న వినాయకుడి గుడి వద్ద వరకు బారికేడ్లతో క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాల మళ్లింపులు కూడా చేస్తున్నారు. రాష్ట్రం నుంచే కాకుండా తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూడా భారీగా భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తారు. దీంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. వీఐపీలు కూడా టికెట్ తీసుకునే దర్శనం చేసుకోవాలని ఆలయం అధికారులు నిర్ణయం తీసుకున్నారు.



కలలంటే నిద్రలో కనేవి కావు ...

# కలలంటే నిద్రపట్టనీయని లక్ష్యాలు



**ఆర్వి ప్రతినిధి, రాజధాని :** ఏపీజే అబ్దులౌ కలాం గా పిలుచుకునే డాక్టర్ అవుల్ పకీర్ జైనులుద్దీన్ అబ్దుల్ కలాం అక్టోబరు15, 1931లో తమిళనాడులోని రామేశ్వరంలో ఆశి యామ్మ జైన్‌లబ్దిన్, జైనులబ్దిన్ మరకయార్‌లకు జన్మించారు. విద్యాభ్యాసం స్థానిక ప్రాధమిక పాఠశాలలో కొనసాగించారు. కళాశాల విద్యను సెయిం ట్ జోసఫ్‌లో కొనసాగించారు. చెన్నై లోని మద్రాస్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందారు. భారత 11వ రాష్ట్రపతి పదవికి ముందు డిఫెన్స్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)తో ఒక ఏరోస్పేస్ ఇంజనీర్‌గా పనిచేశారు. భారతదేశం యొక్క మిస్సైల్ మాన్ గా పిలువబడే కలాం బాలిస్టిక్ క్షిపణి, వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి కృషిచేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్ 2 అణుపరీక్షలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించారు. 2002లో అధ్యక్ష ఎన్నికలలో భారతీయ జనతా పార్టీద్వారా ప్రతిపాదించబడగా , ప్రతిపక్ష కాంగ్రెస్ మద్దతు తెలిపింది. కలాం తన పుస్తకం ఇండియా 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారు. పద్మభూషణ్

3 లో

అధికారులతో సీఆర్డీఏ

## కమిషనర్ సమీక్ష



: రాజధాని శంకుస్థాపన నేపథ్యంలో అధికారులకు కెటాయించిన పనులపై బుధవారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికారిక సంస్థ(సీఆర్‌డీఏ) కమిషనర్ డాక్టర్. ఎన్. శ్రీకాంత్ అధికారులతో సమావేశమయ్యారు. శంకుస్థాపనకోసం ఏర్పిగు చేసిన కమిటీ పనితీరు, అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. శంకుస్థాపన సమయం ఆసన్నమవుతున్న తరుణంలో సంస్థనుంచి చేపట్టాల్సిన పనుల్లో జాప్యం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## మంగళగిరిలో ఎయిమ్స్ ఖరారు

ఆంధ్రప్రదేశ్‌లో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ఏర్పాటుకు కేంద్ర మంత్రి వర్గం బుధవారం ఆమోదం తెలియజేసింది. మహారాష్ట్రలోని నాగపూర్, పశ్చింబంగలోని కల్యాణిలో కూడా ఎయిమ్స్‌ను ఏర్పాటు చేయడానికి సమ్మతించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన కింద రూ. 4,949 కోట్లతో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో సంస్థలోనూ 960 పడకలతో కూడిన ఆస్పత్రి ఉంటుంది. దీంతో పాటు బోధన భవనం, పరిపాలన భవనం, ఆయుష్ భవనం, ఆడిటోరియం, నర్సింగ్ కళాశాల, రాత్రి బస, వసతి గృహం, నివాస సదుపాయాలు ఉంటాయి. నాణ్యమైన వైద్య విద్య, నర్సింగ్ విద్యను అందించడానికి సానిక ప్రజలకు ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు కల్పించడానికి జాతీయ ప్రాధాన్య సంస్థలుగా కొత్త ఎయిమన్స ఏర్పాటు చేస్తున్నాం అని కేంద్రమంత్రి పీయూష గోయలని చెప్పారు.

# జనరంజకం రాజన్ పాలన

## వడ్డీరేట్ల తగ్గింపుతో దేశావృద్ధికి ఊతం



**ఆర్‌వి ప్రతినిధి, రాజధాని :** భారత దేశ ఆర్థిక వ్యవస్థను రిజర్వు బ్యాంక్ గవర్నర్ నడిపిస్తున్న తీరు సర్వజన రంజకంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సంకోభం ఎదుర్కొని వృద్ధి రేట్లు పడిపోతుంటే.. భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం అద్భుతంగా ముందుకు సాగుతోంది. ఈ ఏడాది వృద్ధి రేటు 7 శాతాన్ని అధిగమించనుండడం ఒక ఎత్తైతే, ద్రవ్యోల్బణం దిగి రావడం మరో గొప్ప విజయం. రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాజన్ ముందుచూపుతో నిర్ణయాలు తీసుకోవడంతో పాటు విధాన పరమైన నిర్ణయాల్లో ప్రభుత్వ, పారిశ్రామిక రంగం నుంచి వస్తున్న ఒత్తిళ్లకు లొంగకుండా కఠిన నిర్ణయాలను అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబరు 29 జరిగిన రిజర్వు బ్యాంకు పరపతి సమీక్ష సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వడ్డీ రేటును అనూహ్యంగా అరశాతం తగ్గించడం, సీఆర్ఆర్‌ను యధాతథంగా కొనసాగించడంతో పాటు గృహ రుణాలు తీసుకునేవారికి నిబంధనల విషయంలో సడలింపు ఇచ్చారు. వడ్డీ రేట్ల తగ్గింపు లబ్ధి అంతిమంగా ప్రజలకు చేరాలని రాజన్ ఆకాంక్షించారు. ఈ క్రమంలో ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించిన నిర్ణయం వెలువడిన వెంటనే జాతీయ బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడంలో పోటీ పడ్డాయి. వడ్డీ రేట్లు తగ్గడం వల్ల రుణాలు సులువుగా లభించడం వల్ల పెట్టుబడులు పెరగడానికి అవకాశం ఏర్పడుతుంది. ఒక రకంగా ప్రపంచం ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న తరుణంలో భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా కొనసాగుతుందంటే అది రఘురామ్ రాజన్ పాలన గొప్పతనమేనని చెప్పక తప్పదు.

# సీడ్‌క్యాపిటల్ శంకుస్థాపనకు యువ సైన్యం

**గుంటూరు ఐజి సంజయ్ వెల్లడి**



**ఆర్‌వి ప్రతినిధి,రాజధాని**

సిఎం చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీడ్ క్యాపిటల్ శంకుస్థాపన సభకు సర్వం సిద్ధం చేస్తున్న అధికారులు రాజధాని గ్రామాలకు చెందిన యువ సైన్యాన్ని వాలెంటీర్లుగా నియమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వయంగా గుంటూరు ఐజి సంజయ్ స్వయంగా రంగంలోకి దిగారు. తుళ్ళూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాలతో పాటు గుంటూరు, విజయవాడ కళాశాలల విద్యార్థులను వాలంటీర్లుగా శిక్షణ ఇచ్చి వారి సేవలను శంకుస్థాపన సభ కార్యక్రమాలలో వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఐజి సంజయ్ మాట్లాడుతూ యువకులకు డ్రస్‌కోడ్‌తో పాటు సేవలందించిన వారికి సర్టిఫికెట్‌లు ఇస్తామని తెలిపారు. విద్యార్థులు లేకున్నా దేహదారుఢ్యం వున్నవారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకు భవిషత్తులో సిఆర్‌డీఏ పరిధిలో చేరే ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని రాజధాని గ్రామాల యువకులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోరూరల్ ఎస్‌పి.నారాయణ నాయక్, డిఎస్‌పి మధుసూధనరావు, సిఐ హనుమంతరావు, ఎస్ఐ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యత లేకుంటే వెనుకబాటే



- తుళ్ళూరు మండల ప్రజలకు హితవు పలికిన ఎంపీ గల్లా జయదేవ్
- ప్రతి ఒక్కరూ ఏదో ఒక పనిలో శిక్షణ పొందాలని సూచన
- గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని ఏకరువు పెట్టిన సర్పంచ్ బత్తుల కోటేశ్వరరావు

**ఆర్‌వి ప్రతినిధి, రాజధాని :** ఏదో ఒక పనిలో నైపుణ్యత సాధించి రాజధాని నిర్మాణంలో అవకాశాలను అంది పుచ్చుకుని ముందుకు వెళ్ళ లేకపోతే వెనుకబడక తప్పదని గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్, తుళ్ళూరు మండల ప్రజలతో పాటు రాజధాని ప్రాంతంలో గ్రామాల ప్రజలకు హెచ్చరించారు. ఈ మేరకు తుళ్ళూరు మండలంలో ఉద్దండ్రాయుని పాలెంలో భూమిలేని నిరుపేదలకు ఆయన ఎంఎల్ఏ తెనాలి శ్రావణ్ కుమార్‌తో కలిసి పింఛన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వడ్లమూడి పద్మలత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ గల్లా జయదేవ్ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన అన్నీ దేశాలలో ప్రజలు కనీసం 60 శాతానికి పైగా వివిధ రంగాలలో నైపుణ్యాలు కలిగి ఉంటారన్నారు. మనదేశంలో మాత్రం కేవలం 3 శాతం మంది మాత్రమే సామర్థ్యం కలిగి ఉన్నట్లు గణాంకాలు చెబుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాజధాని నిర్మాణంలో ఏ సామర్థ్యం లేని మన స్థానాలను సామర్థ్యం వున్న ఇతర రాష్ట్రాలవారు, దేశాలవారు ఆక్రమించుకుంటారని ఆయన వివరించారు. అప్పుడు రాజధాని ప్రాంతంలో జీవనం భారంగా మారే ప్రమాద ముందని ఆయన హెచ్చరించారు. అందుకే ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైన ఏదో ఒక వృత్తి ఎన్నుకోవాలని అలాంటివారినందరినీ ప్రభుత్వం బాధ్యత తీసుకుని వారికి ఉచిత వసతి, స్టైఫండ్ ఏర్పాటుతో పాటు శిక్షణ ఇచ్చి వారి ఉపాధి ఉద్యోగ అవకాశాలు చూపెడుతుందని వివరించారు. వయసుతో సంబంధం లేకుండా వారి శక్తి మేరకు ఏదో ఒక పని నేర్చుకునేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. వీలైనంత త్వరగా రాజధాని ప్రాంతంలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. 'సింగపూర్, జపాన్, చెన్నైలకంటే మన రాజధాని పెద్దది. దీన్ని నిర్మించేందుకు వారంతా ఆశక్తి చూపుతున్నారు. 2018 నాటికి సీడ్ కాపిటల్ నిర్మించేందుకు సీఎం కృత నిశ్చయంతో వున్నారు' అని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఆయన వివరించారు. ఎంఎల్ఏ తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాజధాని అభివృద్ధి కమిటీలో ఎంపీ గల్లా జయదేవ్ ఉన్నారని, ల్యాండ్ పూలింగ్ కమిటీలో తాను ఉన్నానని, ఎవరి సమస్యలు తీర్చాలన్నా, తమకు చెబితే సీఎం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరు ఏది చెప్పినా వారి మాటలు విని ఊరి చివరి వరకు సాగనంపి వచ్చిన తర్వాత సమస్యలు పరిష్కారం మాత్రం తమ ద్వారా చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బత్తుల కోటేశ్వరరావు సమస్యలను ఏకరువు పెట్టారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, లంక భూములు, ఎస్సైన్డ్ భూములు అన్న తేడా లేకుండా అందరికీ సమానమైన ప్యాకేజీ, కౌలు చెక్కులు ఇవ్వాలని, గ్రామంలో ప్రజలందరికీ ఉచిత వైద్యం, విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని కొంతమంది ఇంకా రుణమాఫీ వర్తించలేదని, అందరికీ కూడా రుణమాఫీ జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 330 మంది రూ 2500 పింఛన్ కోసం దరఖాస్తులు చేసుకోగా 289 మందికి పింఛన్ మంజూరైనట్లు ఎంపీడీవో మోహనరావు వివరించారు. అనంతరం గ్రామంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎంఎల్ఏ శ్రావణ్‌కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుధీర్‌బాబు, నాయకులు బెల్లంకొండ నరసింహారావు, దామినేని శ్రీనివాసరావు, అనుమోలు సత్యన్నారాయణ, వడ్లమూడి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ధనేకుల సుబ్బారావు పాల్గొన్నారు.




ఒక ఎస్ఎంఎస్.. 20 కోట్లు ఆదాయం..

## ఇదీ 'మీలో ఎవరు కోటీశ్వరుడు' అసలు రహస్యం

'మా' టీవీలో మనమంతా ఎంతో ఇష్టపడి చూస్తున్న మీలో ఎవరు కోటీశ్వరుడు అసలు రహస్యం ఇది. అందులో ప్రేక్షకులు కూడా 10 వేల రూపాయలు గెలుచుకోవచ్చు అంటూ సులభతరమైన అడుగుతారు. ఎస్ఎంఎస్ ద్వారా సమాధానం పంపించండి అంటారు. దీనికి సరాసరి ప్రతి ఎపిసోడ్‌కు 2,41,21,973 మంది ఎస్ఎంఎస్ చేస్తున్నారని అంచనా.. ప్రతి ఎస్ఎంఎస్‌కు ఎయిర్ టెల్ రూ. 5 వసూలు చేస్తుంది. ఆ లెక్కప్రకారం ఒక ఎపిసోడ్‌కు దాదాపు 20 కోట్ల రూపాయల ఆదాయం ఎయిర్‌టెల్‌కు వస్తుంది. దానిలో సగం అంటే రూ.10 కోట్లు మా టీవీకి వాటాగా ఇస్తుంది. అంటే ఎస్ఎంఎస్‌ల ద్వారానే 10 కోట్ల రూపాయల ఆదాయం. కేవలం ఒకరికి లాటరీ ద్వారా 10 వేల రూపాయలు అందజేస్తారు. అందువల్ల ప్రేక్షకులు చట్టబద్ధమైన మోసానికి గురికావద్దు.


# రాజధాని రైతులకు ప్లాట్లు రెఢీ

**ఆర్‌వి ప్రతినిధి, రాజధాని :** రాజధాని భూసమీకరణకు భూములిచ్చిన రైతులకు వారివాటా ప్లాట్లను 2016 జనవరి1న, లాటరీ ద్వారా ఎంపిక చేసి రైతులకు అందజేస్తామని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. రైతుల ఆలోచనలను దృష్టిలో ఉంచుకొని వాస్తుతో కూడిన ప్లాట్లు పంపిణీ చేయనున్నారు. దీనికోసం సర్కారు ముందుగా వాస్తునిపుణులతో చర్చించి తుదినిర్ణయం తీసుకుంటారు. ఈ భారీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ప్రతిపాదిత అమరావతి నగరంలో ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా రోడ్ గ్రిడ్ రూపొందించామని మంత్రి తెలిపారు. 15రోజుల్లో దీని ప్రణాళిక వస్తుందన్నారు. రాజధాని అమరావతి శంకుస్థాపన కోసం ఏర్పాటు చేసిన నాలుగు కమిటీలు తమ పనిని చేపట్టారని ఆయన తెలిపారు.

# నవంబర్‌లో జీశాట్-15 ప్రయోగం

**ఆర్‌వి ప్రతినిధి, రాజధాని :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)నవంబర్ రెండోవారంలో జీశాట్ -15 సమాచార ఉపగ్రహాన్ని ఫ్రెంచ్ గయానా కౌరు అంతరిక్షకేంద్రం నుంచి ప్రయోగించనుంది. మూడు టన్నుల బరువున్న ఉపగ్రహాలను రోదసీలోకి పంపే సాంకేతిక పరిజ్ఞానం భారత్‌కు లేకపోవడంతో 3,100కిలోల బరువున్న జీశాట్-15 ఉపగ్రహాన్ని ఫ్రెంచ్ గయానా అంతరిక్ష సంస్థకు చెందిన ఏరియన్-5 రాకెట్ ద్వారా ప్రయోగించేందుకు ఆంట్రిక్స్ కార్పొరేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. బెంగుళూరులోని ఉపగ్రహాల తయారీ కేంద్రం (ఇసాక్)లో ఉపగ్రహాన్ని తయారు చేసి ఫ్రాన్స్‌కు తరలిస్తారు. ఈ ఉపగ్రహంలో 24 కేయూ బ్యాండ్‌ట్రాన్స్ పాండర్స్ , 36 మెగాహెడ్జ్ బ్యాండ్ విడ్త్ ట్రాన్స్ పాండర్స్ అమర్చి పంపుతున్నారు. ప్రస్తుతం శాస్త్రవేత్తలు జీశాట్ 15 ఉపగ్రహం తయారీలో ఉన్నారు. జీఎస్ఎల్‌వీ మార్స్ -3 రాకెట్ అభివృద్ధి చేసేవరకు మూడుటన్నులకు పైబడిన ఉపగ్రహాలను ఫ్రెంచి గయానా కౌరూ అంతరిక్ష కేంద్రం నుంచి పంపించాల్సి ఉంది.

# రహదారిగా మారిన అమరావతి కరకట్ట

**ఆర్‌వి ప్రతినిధి, రాజధాని :** రాజధాని నగరంలో రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. రాజధాని నిర్మాణానికి 10 రోజుల గడువుమాత్రమే ఉండటంతో శంకుస్థాపనకు వెళ్లే ప్రధానమైన రహదారులు కొత్తసొబగులు సంతరించుకుంటున్నాయి. ప్రకాశం బ్యారేజీ వద్దనుంచి ఉద్ధండ్రాయపాలెం వరకు అమరావతి రాజధాని కరకట్ట మార్గం రూపు మారిపోయింది. వీవీఐపీలు గన్న వరం ఎయిర్‌పోర్టు నుంచి అమరావతి కరకట్ట మార్గం గుండా రాజధాని నగర శంకుస్థాపనకు వెళ్లేందుకు ప్రధాన మార్గంగా ఎంపిక కావడంతో దీని రూపురేఖలను మార్చేస్తున్నారు. ఒకనాడు పిచ్చి కంపలతో గుంతలు పడ్డ మట్టిరోడ్డుకు మహర్దశ పట్టింది. 2.4 కిలోమీటర్ల మేర రహదారి మార్గం రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దారు. ముఖ్యమంత్రి స్థానికంగా లేకపోవడంతో ఆ మార్గంలో రాకపోకలు తక్కువగా ఉండటం వల్ల రహదారి నిర్మాణ పనులకు వేగం పెంచారు. శంకుస్థాపనకు వెళ్లే అన్ని మార్గాల్లో విస్తరణ పనులు జరుగుతున్నాయి. శంకుస్థాపనకు మూడు రోజుల ముందే రహదారులను సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**అతిథులకు భవనాలు సిద్ధం**

**అమరావతి రాజధాని నగరానికి** వచ్చే అతిథులకోసం అమరావతి కరకట్ట వెంబడి ఉన్న అతిథి గృహాలను ముందుగానే సిద్ధం చేస్తున్నారు. ఈనెల 21 నుంచి 23 వరకు అతిథి గృహాలను రిజర్వు చేసే పనిలో నిమగ్నమయ్యారు. అతిథి గృహాలను రిజర్వు చేసే పనిలో నిమగ్నమయ్యారు. అతిథి గృహాల యజమానుల వివరాలను సేకరించి వారితో మాట్లాడి మూడు రోజులు తమకు కేటాయించమని అధికారులు కోరుతున్నారు. అవసరమైతే అద్దె చెల్లించేందుకు సిద్దమే అని భవన యజమానులకు చెబుతున్నారు.

# వృద్ధాప్య పింఛన్ల పంపిణీ

**ఆర్‌వి ప్రతినిధి, రాజధాని :** రాయపూడి గ్రామంలో కొత్తగా 32 వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేశారు. అందులో 29 మందికి జన్మభూమి కార్యక్రమంలో పింఛన్లు అందజేశామని రాయపూడి పంచాయతీ కార్యదర్శి జి.వెంకటప్పయ్య తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీపీ, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు. **దోమల నిర్మూలనా కార్యక్రమం** రాయపూడి గ్రామంలోని ఎస్సీ కాలనీలో దోమలబారిన పడకుండా ఆయిల్ బాల్స్, లిక్విడ్ స్ప్రేలతో దోమల మందులను చల్లారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆ ప్రాంత గ్రామ పంచాయతీ ప్రకార్యదర్శి కాలనీ వాసులకు సూచించారు.

# కలలంటే నిద్రపట్టనీయని లక్ష్యాలు

(మొదటి పేజీ తరువాయి)

పద్మవిభూషణ్‌తో సహా భారతదేశం యొక్క అత్యున్నత పౌరపుం ˆస్కారం భారతరత్న పొందారు. ఆయనకు ముగ్గురమ్మలు అంటే నాకెంతో ఇష్టం అని వారందరినీ కలువగల గటం తన అదృష్టమన్నారు. ఆ ముగ్గురు అమ్మల్లో ఒకరు సొంత అమ్మ, మరొకరు భారత సంగీతానికి అమ్మ ..ఎంఎస్ సుబ్బలక్ష్మి, మరొకరు ప్రపంచానికి అమ్మ మథర్ తెరెస్సా అని చెప్పారు. 1950 తిరుచ్చిలో తాను చదువుకుంటున్నప్పుడు విన్న 'ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అన్న పాట తనను పరవశంలో ముంచెత్తిందని, అప్పటినుంచి ఆమె సంగీతానికి ఎంతగానో అభిమానించా న్నారు. 'ఆమె భారతరత్న అవార్డు తీసుకునే సమయంలో నాతల నిమిరింది. ఆ సంఘటన నేనెప్పటికీ మరువ లేను' అని ఉద్వేగంతో చెప్పారు. వేరే దేశంనుంచి వచ్చి మన దేశానికి వచ్చి నలభై ఏళ్లపాటు అమూల్య సేవల్ని అందించిన మదర్ థెరిస్సా తాను అభిమానించే మూడో అమ్మగా కలాం చెప్పేవారు. తాను ఉదయం నాలుగు గంటలకు నిద్రలేచేవాడినని, మాఅమ్మ ఉదయాన్నే నన్ను నిద్ర లేపేది అప్పుడు స్నానం చేసి లెక్కల ట్యూషన్‌కు వెళ్లేవాడిని, స్నానం చేసిరాకపోతే మా మాస్టర్ పాఠాలు చెప్పేవారు కాదు. నేను ట్యూషన్ పూర్తి అయ్యాక రైల్వే స్టేషన్‌కి వెళ్లేవాడిని మద్రాసు నుంచి వచ్చే దినపత్రికలు పార్సిల్ తీసుకొని వాటిని పంపిణీ చేసేవాణ్ని.

ఈ విధంగా పనిచేస్తూనే చదువుకున్నారు. మాది ఉమ్మడి కుటుంబం సభ్యులు ఎక్కువ మంది ఉండే వారు. 'మా అమ్మ మాత్రం నాకు మిగతా వారికన్నా ఎక్కువ తిండి పెట్టేదని ఆయన చెబుతుండేవారు. ఇంట్లోనేను చివరి వాడిని అవ్వడం, చదువుకుంటూ పని చేయడంవల్ల మా అమ్మ నాపై చాలా శ్రద్ధ చూపేది. మా ఇంట్లో ఆనందం..విశాదం రెండూ ఉండేవని ఆయన ఎప్పుడూ అంటూండేవారు. కలాం శాఖాహారి, మద్యపాన వ్యతిరేకి, బ్రహ్మచారి. ఖచ్చితమైన వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తారు. ప్రజలు తమ భార్యాపిల్లలకు తమ పిల్లలకు ఆస్తులు సంపాదించి పెట్టడం కోసమే అవినీతిపరులవుతారని ఆయన పెళ్లి చేసుకోలేదు. ఇస్లాం ప్రకారమైతే ప్రతి ముస్లీం పెళ్లిచేసుకోవాలి. ఖురాన్ తో పాటు భగవద్గీతను కూడా చదువుతారు. మతఘర్షణలను నిరసించే శాంతికాముకుడు మానవతావాది, వారు తిరుక్కురళ్‌లో చెప్పిన మార్గాన్ని అనుసరిస్తారు. ఆయన చేసే ప్రతి ప్రసంగంలోనూ కనీసం ఒక్క 'పాశురం'నైనా ప్రస్తావిస్తారు.

రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహానీయుడు..ఎప్పుడూ పిల్లల్లో స్ఫూర్తిని నింపేవారు. భావిభారతానికి యువతను సన్నద్ధం చేసేవారు. అదే క్రమంలో షిల్లాంగ్ ఏఐఎంలో ప్రసంగిస్తూ కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తరలించినా లాభం లేకపోయింది. పార్లమెంట్ సమావేశాలు సజావుగా చేయటానికి విద్యార్థుల నుండి సమాధానం రాబట్టాలని అనుకున్నారు. అయితే ఆయన మనస్సులో మాట చెప్పకుండానే కనుమూయడం భారతవాసులను తీవ్రంగా కలచివేసింది.

యువతకు నా సందేశం ఏమంటే మెరుగైన ఆలోచనా సరళిని అలవరచుకొని నూతన ఆవిష్క రణలు రూపొందించాలి. సమస్యలను జయించే ధైర్యలక్షణాలు పెంపొందించు కోవాలి ...అని సందేశమిస్తూ 2020కి భారతదేశాన్ని సూపర్‌పవర్‌గా తయారు చేయాలని యువ తరాన్ని కోరారు.

## మూడో టి20 మ్యాచ్ రద్దు..

# సిరీస్ సఫారీల కైవసం

**ఆర్‌వి ప్రతినిధి, రాజధాని :** భారత్-దక్షిణాఫ్రికా క్రికెట్ జట్ల మధ్య జరిగిన ట్వంటీ 20 సిరీస్‌ను సఫారీలు కైవసం చేసుకున్నారు. మూడో టీ 20 మ్యాచ్ ఈ నెల 8వ తేదీ కోల్‌కతా ఈడెన్‌గార్డెన్స్‌లో జరగాల్సి ఉంది. కానీ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయింది. దీంతో సిరీస్ దక్షిణాఫ్రికా వశమైంది. మొదటి మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసినా భారత్ ఓటమి పాలైంది. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ సెంచరీ చేశాడు. రెండో మ్యాచ్‌లో సఫారీ బౌలర్లు చెలరేగడంతో భారత్ కేవలం 92 పరుగులకే ఆలౌటైంది. ఆ మ్యాచ్ ఓటమితో సర్వత్రా విమర్శలు ఎదుర్కొన్న ధోనీ సేన మూడో మ్యాచ్‌లో పరువు కాపాడుకోవాలని భావించింది. మరోవైపు సఫారీలు ఆ మ్యాచ్‌లో కూడా గెలిచి క్లీన్‌స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కానీ వర్షంతో మ్యాచ్ రద్దయింది. వన్డే సిరీస్‌లోనైనా భారత జట్టు లోపాలు సవరించుకుని విజయం సాధించాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు.

## ఏపీ సీఎస్ ఐవైఆర్‌కు

# పురస్కారం

**ఆర్‌వి ప్రతినిధి, రాజధాని :** భారత్, ఐరోపా వాణిజ్యవేదిక (ఇండోయూరోపియన్ బిజినెస్ ఫోరం ఐఈబీఎఫ్) లండన్‌లో నిర్వహించిన మేక్ఇన్ ఇండియా సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావుకు ఉద్యోగుల విభాగంలో పురస్కారం అందజేసింది. ఈ సదస్సులో విజయవంతమైన వ్యాపార నాయకుడు, వ్యాపారవేత్త, సామాజిక కార్యకర్త, ఉద్యోగుల బ్యూరో(క్రాట్) విభాగాలలో అవార్డులిచ్చారు. ఈ నెల 5న, జరిగిన సదస్సులో హౌస్ ఆఫ్ లార్డ్స్ సమక్షంలో కృష్ణారావుకు ఈ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో బ్రిటన్ ఎంపీ విపుల్ శర్మ, చార్టెడ్ అకౌంటెంట్ సునీల్‌గుప్తా, మాజీ క్రికెటర్ కపిల్ దేవ్, పలువురు ఎన్నారైలు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో అవినీతి..

# ప్రక్షాళన మనోహర్‌కు సాధ్యమేనా?

**ఆర్‌వి ప్రతినిధి, రాజధాని :** భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బీసీసీఐ) అధ్యక్షుడుగా శశాంక్ మనోహర్ రెండోసారి ఎన్నికయ్యారు. ఆర్థికంగా పరిపుష్టమైన బీసీసీఐ ప్రతిష్ఠ కొన్నేళ్లుగా అవినీతితో మసకబారుతోంది. ఐపీఎల్ ఫార్మాట్ వల్ల కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయి. మ్యాచ్ ఫిక్సింగ్‌తో క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణపై అనేక సందేహాలు నెలన్నాయి. లలిత్ మోడీ ప్రహసనంతో క్రికెట్ అవినీతి తారాస్థాయికి చేరింది. చెన్నై సూపర్‌కింగ్స్ జట్టులో భాగస్వామ్యం కలిగి ఉండడం మాజీ బీసీసీఐ అధ్యక్షుడు, ప్రస్తుత ఐసీసీ చైర్మన్ శ్రీనివాసన్‌కు చిక్కులు తెచ్చిపెట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో బీసీసీఐ అధ్యక్ష పదవిని ఆయన వదులుకున్నారు. తర్వాత అనూహ్యంగా జగ్‌మోహన్ దాల్మియా బీసీసీఐ అధ్యక్ష పదవి స్వీకరించారు. ఆయన మరణంతో కొత్త అధ్యక్షుడి నియా మకం అనివార్యమైంది. ఈ పరిస్థితుల్లో తన వర్గం వ్యక్తిని చైర్మన్‌ని చేయాలని భావించిన శ్రీనివాసన్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అరుణ్ జైట్లీ ఆశీస్సులతో బీసీసీఐ కార్యదర్శి అనురాగ్ ఠాకూర్ వర్గం మద్దతుతో నీతిమంతుడిగా పేరున్న శశాంక్ మనోహర్ అధ్యక్ష పదవికి బరిలోకి దిగారు. ఈస్ట్ జోన్‌లోని ఆరు యూనిట్లు మనోహర్ పేరును ప్రతిపాదించాయి. పోటీలో ఇంకెవరూ లేకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. బోర్డును రెండు నెలల్లో సంస్కరిస్తానని ఆయన చెబుతున్నారు. మనోహర్ నిజాయతీని శంఖించాల్సిన అవసరం లేకపోయినప్పటికీ, క్రికెట్‌లో అవినీతి మాత్రం తీవ్ర స్థాయిలో ఉంది. అంత తేలిగ్గా ప్రక్షాళన జరుగుతుందని చెప్పలేము. అయితే క్రికెట్‌ను ప్రేమించే సచిన్, గంగూలీ వంటి క్రికెటర్లు బోర్డు సలహాదారులుగా నియమితులవడం, మనోహర్ సారథ్యం కొంతైనా క్రికెట్‌లో నీతిని పెంచితే అదే పదివేలు.





**సిపియం, సిపిఐ కార్యకర్తల అంధోళన**

**ప్రతినిధి, రాజధాని :** ఒకప్రక్క రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తుండగా రాజధాని ప్రాంతంలోని ప్రజల సమస్యలు పరిష్కారించాలంటూ, అస్సైండ్ భూములకు కౌలు చెక్కులు ఇవ్వలని సిపియం నేతలు భాదితుల పక్షాన పోరాటం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ చట్టం 50 ప్రకారం 13 మంది సిపియం నాయకులు, అందోళనకారులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇదిలా ఉండగా రహదారులు విస్తరణలో భాగంగా ఇళ్ళు కొల్పోతున్న నిర్వాసితులకు తక్షణమే తగు న్యాయం చేయాలని బాధితుల తరుపున సిపిఐ నేతలు సిఆర్‌డిఏ అధికారులకు వినతిప్రతం అందచేసింది.








# ఫుట్‌బాల్ క్రీడా సంగ్రామం.. సంరంభం

ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) 2015 టోర్నమెంట్ అక్టోబరు 3వ తేదీ కోల్‌కతాలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఐఎస్ఎల్ రెండో సీజన్‌ను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకురాలు నీతా అంబానీ ప్రేక్షకుల కరతాలధ్వనుల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయ నృత్యాలతో పాటు ఐశ్వర్యాయ్ నృత్యం, రెహమాన్ పాట ఆకట్టుకున్నాయి. క్రీడా సెలబ్రిటీలు సచిన్, సౌరవ్ గంగూలీ, బాలీవుడ్ స్టార్లు అమితాబ్‌బచ్చన్, అభిషేక్ బచ్చన్, సూపర్‌స్టార్ రజనీకాంత్ తదితర నటులు హాజరయ్యారు. ప్రారంభవేడుకలు ప్రేక్షకులను అలరించాయి.





# కటక్‌లో వెర్రెక్కిన అభిమానం



భారత్‌లో చిన్నా పెద్దా వయో భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు క్రికెట్‌ను అభిమానిస్తారు. అభిమానం ఉండడం తప్పుకాదు. కానీ అది శ్రుతి మించి వెర్రెక్కితేనే సమస్య. మన దేశంలో కొందరు క్రికెట్ అభిమానులు తరచూ వెర్రి పనులు చేస్తుంటారు. ప్రధానంగా జట్టు ప్రత్యర్థి చేతిలో ఓడిపోతుందని తెలిస్తే భరించలేరు. ఆ సమయంలో భావోద్వేగాలను అణచుకోలేక చేసే పనులు క్రీడాస్ఫూర్తికి మచ్చ తెస్తున్నాయి. ఇటీవల ఒడిశాలోని కటక్ భారాబటి స్టేడియంలో మహాత్మాగాంధీ, నెల్సన్ మండేలా సిరీస్‌లో భాగంగా భారత్–దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో టి 20 మ్యాచ్ జరిగింది. మ్యాచ్‌లో భారత జట్టు మొదట బ్యాటింగ్ చేసి కేవలం 92 పరుగులకే కుప్పకూలిపోయింది. మొదటి మ్యాచ్‌లో వీరవిహారం చేసిన రోహిత్‌శర్మ తదితర ఆటగాళ్లు ఈ మ్యాచ్‌లో స్వల్ప స్కోరులతో పెవిలియన్‌కు చేరారు. దీంతో 93 పరుగుల లక్ష్యంగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టు 63 పరుగుల వద్ద ఉండగా భారత అభిమానులకు తమ జట్టు ఓడిపోతుందని అర్థమైపోయింది. ఈ ఘోర పరాజయాన్ని వారు తట్టుకోలేక పోయారు. అంతలో కొందరు ఆకతాయిలు భారత జట్టుపై ఆక్రోశంతో వాటర్‌బాటిల్‌లను మైదానంలోకి విసిరారు. వారిని చూసి అనేకమంది బాటిళ్లను విసరడం ప్రారంభించారు. ఎవరూ వారిని నిలువరించే ప్రయత్నం చేయకపోయారు. దీంతో మ్యాచ్ నిర్వహించడం కష్టమని భావించిన అంపైర్లు మైదానం మధ్యలోకి వచ్చి ఏమి చేయాలని ఆలోచించారు. కొంత సమయం తర్వాత మరలా ప్రారంభించగా మరలా ప్రేక్షకులు రెచ్చిపోవడంతో రెండోసారి ఆట నిలిపివేయాల్సి వచ్చింది. తిరిగి రెండో సారి ప్రారంభించగా దక్షిణాఫ్రికా జట్టు నిర్దేశిత పరుగులను సాధించి ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. అభిమానులు ఎంత అడ్డుకున్నా మ్యాచ్ ఆగకపోగా చెడ్డ పేరు మిగిలింది. మరోవైపు నిర్వాహకులు ఏం చేస్తున్నారంటూ మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత గవాస్కర్ మండిపడ్డారు. కటక్ స్టేడియంలో రెండేళ్లపాటు అంతర్జాతీయ మ్యాచ్‌లు నిషేధించాలని డిమాండ్ చేశాడు. సచిన్ సైతం అభిమానుల తీరును తప్పుపట్టాడు. అటువంటి చర్యల వల్ల ఆటకు మంచి జరగదని, అభిమానులు మరింత పరిణితితో ప్రవర్తించాలని హితవు పలికాడు. కెప్టెన్ ధోనీ మాత్రం అభిమానులకు మద్దతు పలికాడు. సరదా కోసం వారు అలా చేశారని, పెద్దగా పట్టించుకోనవసరం లేదని కూల్‌గా చెప్పాడు. ఐసీసీ మార్గదర్శకాల ప్రకారం బాటిళ్లతో అభిమానులను స్టేడియంలోకి అనుమతించకూడదని, ఈ ఘటనపై నివేదిక సమర్పించాలని బీసీసీఐ ఒడిశా క్రికెట్ సంఘాన్ని ఆదేశించింది. ఏదేమైనా ఆటను క్రీడా స్ఫూర్తితో ఆస్వాదించి, విజేతలెవరైనా వారిని అభినందించడం అవసరం.



# క్రీడలు ఉత్సాహాన్నిస్తాయి

## ఏఎన్‌యూ పీడీ ఆచార్య కిషోర్

**ఆర్‌వీ ప్రతినిధి – రాజధాని :** దైనందిన ఉద్యోగ జీవనంలో పని ఒత్తిడిలో అలసిపోయిన ఉద్యోగులకు క్రీడలు ఉత్సాహాన్నిస్తాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ సంచాలకులు ఆచార్య వై.కిషోర్ అన్నారు. విశ్వవిద్యాలయంలో ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ దక్షిణ మండల ఇండోర్ గేమ్స్ మీట్ 2015 ప్రారంభ వేడుకలు ఇటీవల జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో, పాఠశాలల్లో ఖచ్చితంగా ఆటస్థలాలు ఉండాలని, వ్యాయామ విద్యకు పెద్ద పీట వేస్తే యువతరం శారీరక దారుఢ్యం పొందడంతో పాటు క్రీడాస్ఫూర్తిని అలవరుచుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. దక్షిణ భారత స్థాయిలో జరుగుతున్న ఈ క్రీడలకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని సభకు అధ్యక్షత వహించిన గుంటూరు ప్రాంతీయ భవిష్యనిధి కమిషనర్ సంజయ్ బిష్ట్ తెలిపారు. ఆటలు జీవితంలో ఒక భాగమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో అవి ముఖ్య పాత్ర వహిస్తాయని ప్రత్యేక ఆహ్వానితులు, విశ్వవిద్యాలయం వ్యాయామ విద్య కళాశాల ప్రినిపాల్ పి.జాన్సన్ అన్నారు. గుంటూరు రీజియన్ పి.ఎస్. కమిషనర్–2 టి.ఇందిర స్వాగతోపన్యాసంలో క్రీడాకారులకు ఉండాల్సిన ఐదు ముఖ్య లక్షణాలను వివరించారు. సహాయ కమిషనర్ ఎన్‌వి ప్రసాదరావు, అధికారులు టి శ్రీధర్, ఎం విజయకుమార్, షేక్ ఖాదర్ హుస్సేన్, ఎం రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆధిక్యంలో హంపి



మాంటెకార్లో : మోనాకోలోని మాంటెకార్లోలో జరుగుతున్న ఫిడె మహిళల గ్రాండ్ ప్రి చెస్ టోర్నీలో కోనేరు హంపి జోరుకొనసాగిస్తుంది. శుక్రవారం ఆరోరైండ్ నల్లపావులతో ఆడిన ఆమె సరసాదత్ (ఇరాన్)పై విజయం నమోదు చేసింది.తాజా ఫలితాల్లో 4.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉందిన ఆతరువాతి స్థానాల్లో మజైచుక్ , (ఉక్రెయిన్) హౌయిఫాన్(చైనా) తర్యాతి స్థానాల్లో ఉన్నారు.

## రాజధాని సినిమా

# శశికపూర్‌కు జీవిత సాఫల్య పురస్కారం



ప్రముఖ బాలీవుడ్ నటుడు శశికపూర్ సినీరంగానికి చేసిన సేవలకుగాను జాగ్రన్ చిత్రోత్సవంలో జీవిత సాఫల్య పురస్కారం లభించింది. ఇటీవల ముంబయిలో జరిగిన చిత్రోత్సవ ముగింపు కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు శ్యామ్ బెనగల్ చేతులమీదుగా శశికపూర్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆహూతులు మాట్లాడుతూ శశికపూర్ సినీ ప్రస్థానం స్ఫూర్తిదాయకమని, ఆయన గౌరవానికి తులతూగే పురస్కారమేదీ లేదని కొనియాడారు. నవాజుద్దీన్ సిద్దిఖీ, అమీజాక్సన్, గుల్షన్‌గ్రోవర్, మధుర్ భండార్కర్ , టిగ్మాన్షు ధులియా, సుధీర్ మిశ్రా తదితర బాలీవుడ్ ప్రముఖులు హాజరయ్యారు.

ఉత్తమ దర్శకుడిగా సూజిత్ సర్కార్(పీకూ), ఉత్తమ తొలిచిత్ర దర్శకుడిగా నీరజ్ ఘైవాన్(మసాన్), ఉత్తమ నటుడిగా దులాల్ సర్కారు (చోతొచెర న చోబి–బెంగాలీ) ఉత్తమ నటిగా భూమి పెడ్నేకరన్ దవమ్‌లగాకే హైసా) ఉత్తమ సహాయ నటుడిగా సంజయ్ మిశ్రా (మసాన్) ఉత్తమ సహాయ నటిగా టబు(హైదర్)ఉత్తమ సంగీత దర్శకుడిగా విశాల్ భరద్వాజ్ పురస్కారాలు అందుకున్నారు. ఉత్తమ చిత్రంగా చోబి (బెంగాలీ) నిలిచింది.



గుణశేఖర్ ఎన్నో ఆశలతో, తన శక్తిని ధారపోసి, ఉన్నదంతా సినిమాకే వెచ్చించి తీసిన చారిత్రాత్మక సినిమా రుద్రమదేవి. కాకతీయసామ్రాజ్యాధిపతి గణపతిదేవుడుకు కుమార్తె జన్మిస్తుంది. ఆరోజుల్లో కుమారుడే రాజ్యవారసుడవుతాడు. అందువల్ల ఆయన రుద్రమదేవిని కుమారుడు రుద్రమదేవుడుగా ప్రజలకు పరిచయం చేస్తాడు. ఆమె ప్రక్కరాజ్యాల రాజులతో నిరంతరం పోరును ఎదుర్కొంటునే ఉంటుంది. రానా చిన్నరోల్ చేసినప్పటికీ రుద్రమదేవి ప్రేమికుడిగా సరిపోయాడు. గోనగంగారెడ్డి (అల్లు అర్జున్) సినిమాకి హైలెట్‌గా నిలిచారు. ప్రకాష్‌రాజ్ , కృష్ణంరాజు ఈ సినిమాలో చాలా ఈజీగానటించారు. నిత్యామీనన్, క్యాథరిన్ థెరీస్సా, హన్సానందిని అందంగా కనిపించారు. చిరంజీవి వాయిస్ ఓవర్ బావుంది. అయితే విలన్ రోల్‌ను గుణశేఖర్ శక్తివంతంగా తీర్చి దిద్దలేకపోయారు. 50 పైగా క్యారెక్టర్లు మనల్ని గందరగోళం చేస్తాయి. అజయ్‌విన్సెంట్ కెమేరా పనితనం మన మనస్సుల్ని ఆకట్టుకుంటుంది. ఎన్నో అవార్డులు అందుకున్న తోటతరణిచక్కటి సెట్లను సినిమాకు ఏర్పాటు చేశారు. ఇళయరాజా సంగీతం పర్వాలేదు. పరుచూరి సోదరుల సంభాషణలు బావున్నాయి. స్క్రీన్‌ప్లే ఇంకా బాగాతీయవచ్చుననిపిస్తుంది. సినిమాలో కొన్ని సీన్‌లో టీవీ సీరియళ్లను తలపిస్తుంది. రుద్రమదేవి చేసిన మంచి పనులను చెబుతారు కాని, చూపక పోవడం కొంచెం నిరాశకు గురిచేస్తుంది. మొత్తం మీద చరిత్రను తెలుసుకోవడానికి ఒక సారి ఈ సినిమాను చూడాలి.




నాణ్యమైన సినిమాలు అందించే వంశీ తన స్టైల్లో రూపొందిస్తున్న చిత్రం 'మెల్లగాతట్టింది మనస్సు తలుపు'. ఆజ్మాల్ అమిర్, నిఖిత నారాయణ హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. డీ వెంకటేశ్ నిర్మాణ సారధ్యం వహిస్తున్నారు. ఈ సినిమా అక్టోబరు 16న విడుదల కానుంది.



అక్కినేని నటవారసత్వంలో కొత్తగా వెండితెరకు హీరోగా పరిచయమవుతున్న నాగార్జున చిన్న కుమారుడు అక్కినేని అఖిల్ పేరునే అతని సినిమా టైటిల్‌గా పెట్టారు. ఈ సోషియో ఫాంటసీ సినిమాను ఈనెల 21 నవిడుదల చేయనున్నారు. ఈ సినిమాకు నిర్మాతలు హీరో నితిన్, ఆయన తండ్రి సుధాకర్‌రెడ్డి కాగా, సంగీతం తమన్, అనుప్ రూబెన్ అందిస్తున్నారు. అలనాటి ప్రఖ్యాత నటులు దిలీప్‌కుమార్, సైరభానుల మనుమరాలు షాయేషా సైగల్ హీరోయిన్‌గా, మరో కథానాయకిగా అమిర దస్తర్ నటిస్తున్నారు.




ఎంతో కాలం నుండి హిట్ లేక బాధపడుతున్న జూనియర్ ఎన్టీఆర్ డైరెక్టర్ సుకుమార్ రూపొందిస్తున్న 'నాన్నకు ప్రేమతో' మీద ఎంతో ఆశలు పెట్టుకున్నారు. దీనిలో రకుల్‌ప్రీత్‌సింగ్ ఎన్టీఆర్‌కు జోడీగా నటిస్తున్నారు. జగపతిబాబు క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తున్న ఈ సినిమాకి సంగీతం దేవీశ్రీప్రసాద్ కాగా, నిర్మాణ బాధ్యతలను బీవీఎస్ఎన్ ప్రసాద్ స్వీకరించారు.

Editor-in-Chief : Pattan H Khan, Printed and Published by him, Owner: Pattan H Khan APTEL14598. Printed at Jagathi Publications Ltd., D.No. 5-625, Vadlamudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist., A.P.. Cell : 94406 62699, email : rv@rajadhanivartalu.com